జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :28 పేజీలు 8 వెల : 5 శనివారం 18 అక్టోబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు
మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489



## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం

2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం

భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం



## రాజకీయాల్లో యువతకు భాగస్వామ్యం

**సేనతో సేనాని పేరిట వినూత్న కార్యక్రమం**

**డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి**

అమరావతి:రాజకీయ వ్యవస్థలో నవతరం యువతను భాగస్వామ్యం చేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సమాజంలో మార్పు కాంక్షించే ప్రతీ ఒక్కరికీ వారి వంతు సేవలు మాతృభూమికి అందించే అవకాశం కల్పించేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 'సేనతో సేనాని – మన నేల కోసం కలిసి నడుద్దాం' అంటూ ఒక వినూత్నమైన కార్యక్రమాన్ని జనసేన నిర్వహించనుందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా ఔత్సాహిక యువతీ, యువకులు తమకు నచ్చిన అంశాన్ని ఎంచుకుని సేవలు అందించే అవకాశాన్ని ఈ వేదిక కల్పించనుందని తెలిపారు. మార్పు కోరుకుంటే రాదని.. మార్పు కోసం ప్రయత్నిస్తే వస్తుందని ఉద్ఘాటించారు. ఈ ప్రయత్నంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేందుకు ఖీఖీ కోడ్ స్కాన్ చేసి, లేదా లింక్ మీద క్లిక్ చేసి ఇప్పుడే రిజిస్టర్ చేసుకోవాలని పవన్ కల్యాణ్ సూచించారు.

# బిసి రిజర్వేషన్ల కోసం ఆంధ్రాలో జెఏసి

**బిసి బిల్లుపై మోడీతో బాబు మాట్లాడాలి**

**26న మరోమారు సమావేశమై జెఎసి ఏర్పాటుకు నిర్ణయం**



విజయవాడ: పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్‌లో జేఏసీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సీఎం చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీసీల కోసం పోరాటం చేయటంపై హర్షం వ్యక్తం చేశారు.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ కుల సంఘాలు భేటీ అయ్యాయి. డాక్టర్ ఎన్. మారేష్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నేతలు, ప్రతినిధులు శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ నెల 26న అన్ని బీసీ కుల సంఘాలు కలసి జేఏసీ ఏర్పాటుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎన్ మారేష్ మాట్లాడుతూ.. బీసీలకు రాజ్యాధికారం బీసీ బిల్లుతోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బీసీ బిల్లుపై ప్రధాని మోడీతో చర్చించాలని కోరారు. టీడీపీ బీసీల పార్టీ స్థాయి నుంచి ఓబీసీల పార్టీగా ఎదగాలన్నారు. కేంద్రంలో నిర్ణయాత్మక శక్తిగా ఉన్న చంద్రబాబు బీసీ బిల్లుపై దృష్టి సారించాలని వినతి చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో దేశ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీల మద్దతు కోరుతామన్నారు. చంద్రబాబు బీసీలపై తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు చంద్రబాబుతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఓబీసీల గుండెల్లో చిరస్థాయిగా చంద్రబాబు మిగిలిపోతారని తెలిపారు. బీసీ బిల్లు కోసం యుద్ధాలు అక్కర్లేదని.. లక్షల కోట్ల బ్జడెట్లో అవసరం లేదన్నారు. జనాభాపరంగా బీసీలకు రావాల్సిన వాటా కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో దశలు వారీగా పార్లమెంటులో బీసీ బిల్లు సాధన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఎన్ మారేష్ పేర్కొన్నారు.

## తిరుమల లడ్డూ ధరల పెంపు అబద్ధం

**దుష్ప్రచారాలను భక్తులు నమ్మవద్దు**

**కొందరు కావాలనే అసత్యప్రచారాలు**

**మండిపడ్డ టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు**



తిరుమల: శ్రీవారి లడ్డూ ప్రసాదాల ధరలను పెంచుతున్నట్లు కొందరు అబద్దాలు ప్రచారం చేయడంపై టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం, రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే కుట్రతో ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేయడం తగదన్నారు. లడ్డూ ప్రసాదం ధరల పెంపు వార్తలు పూర్తి అసత్యాలని, ఆధారాలు లేనివని ఆయన ఖండించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. లడ్డూ ప్రసాదాల ధరలను పెంచే ఆలోచనేలేదని ఆయన స్పష్టం చేశారు. గత కొద్ది రోజులుగా తిరుమల లడ్డూ ప్రసాదం ధరలను పెంచుతారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. తిరుమల లడ్డూను పెంచేందుకు టీటీడీ ప్రయత్నాలు చేస్తోందంటూ వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ప్రచారంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు స్పందిస్తూ... ధరల పెంపుపై క్లారిటీ ఇచ్చారు. శ్రీవారి లడ్డూ ధరలను పెంచే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. లడ్డూ ధరల పెంపు వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. కావాలనే కొన్ని ఛానళ్లు పని గట్టుకొని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డూ ధరల పెంపు అంటూ నిరాధార వార్తలను ప్రసారం చేస్తున్నారని అన్నారు. టీటీడీపై కొన్ని ఛానళ్లు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నాయని ఫైర్ అయ్యారు. లడ్డూ ధరలను పెంచే ఉద్దేశం టీటీడీకి లేదని స్పష్టం చేశారు. టీటీడీ, ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆరోపించారు. తప్పుడు వార్తలు ప్రసారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని నాయుడు పేర్కొన్నారు.

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

**బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్**

**బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే**

**దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి**

**బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం భట్టి**



2లో..



## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

**ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు**

**భారీగా ఆయుధాలు అప్పగింత**

**వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం**

2లో..

మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు.



2లో..

## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

**ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు**

**గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా**

అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది.



2లో..

## భగ్గుమంటున్న బంగారం ధరలు

**అందనంతగా రోజురోజుకూ పెరుగుదల**

**ఏకంగా 3వేలు పెరిగిన తులం బంగారం ధర**



2లో..

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ

మరోమారు అక్కను వెళ్లగక్కిన రాజగోపాల్



2లో..

## రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

## ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

హైదరాబాద్: తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల పక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

# బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే



ఖమ్మం: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు.

బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు.

## రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

**ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా**



హైదరాబాద్: హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క ÷-రమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న




రాయపూర్:మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళు ,, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు

దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

వాషింగ్టన్: ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి.

# కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది.!

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసు కుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించారు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నాయి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీతిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు. వర్షాలకు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఎక్కడా తట్టెడు మన్ను పోయడం లేదు. ఉద్యోగుల్లో అవినీతి పెరిగింది. డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదు. ఎసిబి నామమాత్రపు దాడులను ఉద్యోగులు లెక్కచేయడం లేదు. ఇక కొత్తగా కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు నడుస్తోంది.ఆమె అవినీతిలో కూరుకుపోతున్న వైనం బాహాటంగా వినవస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తున్నది. దీనికితోడు సిఎం, మంత్రులు తనపై కక్షకట్టారని కొండా దంపతులు, కుటుంబం కూడా ఆరోపిస్తోంది.తాజాగా కేబినేట్‌కు డుమ్మా కొట్టారు. మొన్నటికి మొన్న మేడారం సమీక్షకు కూడా దూరంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌చార్జి మంత్రి పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అనుమానంతో ప్రభుత్వం ఆయనను ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నారన్న సమాచారంతో బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి

వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ముసలం పుట్టిందా అన్ని చర్చ సాగుతోంది. ఇన్నాళ్లూ గుట్టుగా సాగిన అవినీతి బయట ప్రజల్లో చర్చకు దారితీస్తోంది. మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ వర్సెస్ పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా కొన్నిరోజులుగా బయటికి వచ్చినవన్నీ కొన్ని మాత్రమే. కానీ, తెరవెనక అవినీతి అనకొండలు ఉన్నట్టు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో బయటపడింది. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విబేధాలు బయటపడినట్టు కనిపిస్తున్నా..ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంటు కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్టు సమాచారం. మైనింగ్‌లో గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. కంపెనీల వ్యవహారంపై కొంతకాలం కిందట మంత్రి కొండాకు ఉప్పందడంతో ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి కంపెనీతో డీల్‌కు ప్రయత్నించాడనే ఆరోపణలున్నాయి. ఈ పరిణామాల వల్లే మేడారం పనుల్లో సురేఖను దూరం పెట్టడం, ఓఎస్డీని తొలగించి మంగళవారం రాత్రి కొండా నివాసానికి పోలీసులను ఉసిగొల్పినట్టు స్పష్టమవుతున్నది. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం ఒక్కటే కనిపిస్తున్నా అనేక విధాలుగా అవినీతి గుప్పుమంటోంది. కెసిఆర్‌ను తిట్టిపోస్తూ ...వీరు కూడా అలాగే తయారయ్యారన్న ప్రచారం సాగుతోంది. పనులకు, బిల్లులకు పర్సెంటీజుల లేనిదే రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ అవినీతి ఎప్పటికైనా బద్దలు కాక తప్పదని బిఆర్ఎస్ ధీమాగా ఉంది. తమ అవినీతి వ్యవహారం ఇక బయటకు రాదన్న భరోసా కూడా ఉంది.

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

నల్లగొండ:మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు నియోజకవర్గంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరుతో జారీ చేసిన అంశాలపై సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆయన స్పందిస్తూ కేవలం ప్రజలకు మేలు చేసేందుకే అని అన్నారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు . మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు. ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.

## భగ్గుమంటున్న బంగారం ధరలు



హైదరాబాద్: బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది. ధనత్రయోదశి కి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు,

ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు.

అంతేకాదు, ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు.

ఉదయం న్యూస్


# దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటాం.

**ఉదయం న్యూస్ వనపర్తి**



పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి..ప్రధానమంత్రికి లేఖ రాసిన తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్,నాగర్ కర్నూల్ ఎంపీ, తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గౌరవనీయులు డాక్టర్ మల్లు రవి.దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన డీజీపీ, ఇతర పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని.. నాగర్ కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి ప్రధాని మోదీకి లేఖ రాశారు. పూరన్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రధాని కార్యాలయంలో లేఖను అందజేసిన అనంతరం.. ఎంపీ మల్లు రవి ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో విలేఖరులతో మాట్లాడారు.హర్యానాలో తెలంగాణకు చెందిన దళిత ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ సూసైడ్ లెటర్ రాసి ఆత్మహత్య చేసుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ, ఐఐఎంలలో చదివి.. అతి చిన్న వయస్సులోనే సివిల్స్ రాసి ఐపీఎస్ అధికారి అయ్యారు. రాష్ట్రపతి అవార్డు కూడా తీసుకున్నారు. ఆయన పైఅధికారుల ఒత్తిడి కారణంగా అతను ఆత్మహత్య చేసుకున్నారు. ఇది చాలా దురదృష్టకరం. అతని సూసైడ్‌కు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీని కోరాం. అలాగే.. మరోచోట ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని అన్ని రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలకు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాం' అని ఎంపీ మల్లు రవి వివరించారు. ఆత్మహత్య చేసుకొని వారం గడుస్తున్నా.. ఇంకా పోస్టుమార్టం జరగలేదు. ఐపీఎస్ అధికారి ఆత్మహత్యకు కారణమైన ఉన్నతాధికారులపై చర్యలు తీసుకోవాలని అతని భార్య, కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. డీజీపీని సస్పెండ్ చేయాలని కోరుతున్నారు. వీలైనంత త్వరగా హోంమంత్రి వారి డిమాండ్లను అమలు చేయాలి. షెడ్యూల్ క్యాస్ట్ పార్లమెంట్ మెంబర్‌గా నేను కూడా డిమాండ్ చేస్తున్నా. దీనికి సంబంధించిన లెటర్‌ను కూడా ప్రధాని కార్యాలయంలో అందజేశాం' అని ఎంపీ చెప్పారు.'ఆత్మహత్యకు పాల్పడ్డ ఐపీఎస్ అధికారి కుటుంబ సభ్యులకు కూడా లేఖ రాశాం. అధైర్యపడొద్దని భరోసా ఇచ్చాం. దేశంలోని దళితులందరూ మద్దతుగా నిలుస్తారని లేఖలో ధైర్యాన్నిచ్చాం. ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ కమిటీ మీటింగ్‌లో నేను సభ్యుడిగా ఉన్నాను. ఇవాళ కమిటీ సమావేశం జరగనుంది. ఐపీఎస్ అధికారి సూసైడ్ ఘటనను కమిటీ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్తా. బాధ్యులైన డీజీపీ, ఇతర అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరతా. అంతేకాకుండా నేషనల్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు కూడా దీని గురించి వివరిస్తా. ప్రధానికి రాసిన లేఖను అందజేస్తా. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరతా. జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఈ లేఖలను పంపిస్తా. అంతేకాకుండా.. అన్ని రాష్ట్రాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ ఎంపీలను కలుస్తా. అందరం కలిసి ప్రధాని, హోంమంత్రిని కలిసి చర్యలు తీసుకోవాలని ఒత్తిడి చేయాలని వారికి తెలియజేస్తాం. అవసరమైతే వారి అందరితో కలిసి చండీఘర్ వెళ్తాం. వారి కుటుంబానికి అండగా నిలుస్తాం.' అని స్పష్టం చేశారు.'రెండు ముఖ్యమైన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను రాసిన లేఖలను ప్రధాని కార్యాలయంలో అందజేశా. వాటిల్లో మొదటిది మన్ననూర్ నుంచి శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్. 765 జాతీయ రహదారి ప్రాజెక్టు ఇది. దీని గురించి గతంలోనే ముఖ్యమంత్రి, ఎంపీలం అందరం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశాం. తాజాగా ఇదే ప్రాజెక్టు కోసం సీఎం రేవంత్ రెడ్డి.. ప్రధాని మోదీకి లేఖ రాశారు. నా పార్లమెంట్ నియోజకవర్గంలో దీని నిర్మాణం జరగనుంది. కాబట్టి నేను కూడా ప్రధానికి లేఖ రాశాను. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.800 కోట్లు అవుతాయని అంచనా. ఆ మొత్తాన్ని మంజూరు చేయాలని లేఖలో కోరాం' అని డాక్టర్ ఎంపీ మల్లు రవి వివరించారు.'రెండు రాష్ట్రాలను కలుపుతున్న బ్రిడ్జ్ కోసం కూడా అడిగాం. ఆ బ్రిడ్జ్ అచ్చంపేట సమీపంలోని మద్దిమడుగు నుంచి మాచర్లను కలుపుతుంది. దీన్ని కృష్ణా నదిపై నిర్మించాల్సి ఉంది. ఇంటర్ స్టేట్ కనెక్టివిటీ స్కీమ్ కింద ఈ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి లేఖ రాసి పంపించారు. ఈ రెండు లేఖలను ప్రధానమంత్రి కార్యాలయంలో అందజేశాం' అని తెలంగాణ రాష్ట్ర ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు,ఎంపీ డాక్టర్ మల్లు రవి, వెల్లడించారు.

## కొండా సురేఖకు మద్ధతుగా ఏకమైన మంత్రులు.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ లో మంత్రి కొండా సురేఖ వివాదం విషయంలో ఓ ముగ్గురు మినహా మిగతా మంత్రులు అందరూ ఏకమైనట్లు తెలుస్తోంది. శుక్రవారం సురేఖకు ఏకమైనట్లు తెలుస్తుంది రాబోయే రోజుల్లో తమకు జరగదని గ్యారెంటీ ఏంటనే అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సామాచారం. సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ను అరెస్ట్ చేసేందుకు అర్ధరాత్రి ఆమె ఇంటికి వెళ్లడం, వారిని సురేఖ కుమార్తె సుస్మిత అడ్డుకోవడం వంటి పరిణామాల నేపథ్యంలో సురేఖకు అండగా ఉండాలని కొందరు మంత్రులు నిర్ణయించుకున్నట్టు తెలిసింది. సురేఖ ఫోన్ చేసి మంత్రి ఇంటి పైకి పోలీసులను పంపడం సంప్రదాయం కాదని, తాము అండగా ఉంటామని చెప్పినట్టు తెలుస్తోంది.

## అనుమానస్పదంగా మృతి చెందిన సనాధుల వివేక్.. గురుకుల పాఠశాల ఆవరణలో పరిశీలించిన అధికారులు!

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సనాదుల వివేక్ ఈ నెల 7న పాఠశాల ఆవరణలో అనుమానాస్పదంగా మృతి చెందగా, శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు మరియు సభ్యులు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా సంఘటనపై జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,తొ కలిసి ఏసీపీ సంబంధిత అధికారులు మరియు బాధిత తల్లితండ్రులను, తరగతి విద్యార్థులను విచారించారు. అనంతరం ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు మీడియాతో మాట్లాడుతూ.విచారణ నడుస్తుందని, పూర్తి నివేదిక ఇవ్వడానికి ఒక నెల రోజుల సమయం పడుతుందని, అదేవిధంగా సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని, అదేవిధంగా అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, విచారణ అనంతరం దోషులను నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి పలు ఆదేశాలను జారీ చేశామని, తీసుకునే చర్యలను గురించి వారంలోగా తెలియజేస్తామని తెలిపారు. అలాగే ఎక్కడైన లోటుపాట్లు ఉంటే తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హుస్నాబాద్ ఆర్డీవో, డీఎస్పీ, మెడికల్ సూపరింటెండెంట్, విద్యాలయ ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# బస్తీలను బాగుపరిచింది కేసీఆర్ పిలిస్తే పలికే నాయకుడు దిగువంతం మాగంటి గోపీనాథ్ సింగరేణి నిరంజన్ రెడ్డి మాజీమంత్రి

**ఉదయం న్యూస్ వనపర్తి.**



బస్తీలను బాగుపరిచింది కె.సి.ఆర్. ముస్లీం మైనారిటీలు బి.ఆర్.ఎస్ పక్షం. పిలిస్తే పలికిన నాయకుడు దివింగత మాగంటి.గోపీనాథ్. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి .మాజీ మంత్రి జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో మాగంటి.సునీత గెలుపు కోసం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు రహ్మత్ నగర్ డివిజన్ బూతు నం.156,157 విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గాన్ని మాగంటి.గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని రోడ్లు,డ్రైనేజీలు,బస్తీ దవాఖానలు,బస్తీలలో నివసిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇప్పించి ప్రజల గుండెల్లో నిలిచారని ప్రజలు నిండు మనసుతో సునితమ్మను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ముస్లిం మైనారిటీ సోదరులకు కె.సి.ఆర్ డబల్ బెడ్ రూమ్స్,సాధిఖానాలు,షాది ముబారక్,విదేశ విద్య బరోసా,రంజాన్ తోఫా ఇచ్చారని మైనారిటీ వర్గాలంతా కె.సి.ఆర్ వైపు స్పష్టతతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంగా ఉన్నారని నిరంజన్ రెడ్డి అన్నారు. చిరు వ్యాపారులను,మహిళలను మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలసి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాగంటి సునితమ్మ ఉప ఎన్నికల్లో విజయ కేతనం ఎగరేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,వెంకటేశ్వర రెడ్డి,నందిమల్ల.అశోక్,బోర్ల.భీమన్న,మధుసూదన్ రెడ్డి,దేవర్ల.నరసింహ, నవీన్ రెడ్డి,నాగమ్మ,చిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, నిరంజన్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,రెవెల్లి.శ్రీనివాస్ రెడ్డి,చెన్నారం.మధుసూదన్ రెడ్డి,లాలూ పాతపల్లి గోవిందు నాయుడు, స్థానిక నాయకులు ఉన్నారు.

## నిర్మల దర్గా పీఠాధిపతిని సన్మానించిన వోక్స్ ఆస్తుల ప్రసన్న మరియు కోఆర్డినేషన్ ఎక్స్ కమిటీ సభ్యులు షేక్ జాంగిర్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**




నిర్మల్ దర్గా పీఠాధిపతిని సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు
బుధవారం రాత్రి వనపర్తి పట్టణంలోనే నర్సింగయపల్లిలో హజరత్ సోఫీ హుస్సేని అలీ శా ఖదిరి సత్తారి సర్కార్ గందోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిర్మల్ దర్గా పీఠాధిపతి జీసాన్ పాషా ఖాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీసాన్ పాషా ఖాద్రి వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని అలాగే భక్తి మార్గంలో మొహమ్మద్ ప్రవక్త ప్రబోధానాలను పాటిస్తూ ప్రజలు మంచి జీవనం పాటించాలని పేర్కొన్నారు. గందోత్సవంలోఅధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగాషేక్ జహంగీర్ వనపర్తి జిల్లా BRS నాయకులు.Ex వక్ఫ్ఆస్తుల రక్షణ మరియు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతినెలా జరిగే నెల ఫతేహా కు మరియు ప్రతి సంవత్సరం జరిగే ఈ గందోత్సవానికి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా గతంలో టిఆర్ఎస్ సర్కార్ హయాంలో గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహకారంతో 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి వసతులు కల్పించడం జరిగింది. రాబోయే రోజులలో నిరంజన్ రెడ్డి గారి సహకారంతో ప్రజల ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతుల కల్పిస్తామని తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో నాలుగో వార్డ్ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాలరాజు , నాయకులు సూర్యవంశం నరేందర్, ముస్లిం మత పెద్దలు జబ్బార్ , కమురు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు శంషు, జాఫర్, నవాజ్, కలీం తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.

# డోర్నకల్- గద్వాల కొత్త రైల్వే లైన్ కు సర్వే పూర్తి.

**ఉదయం న్యూస్ వనపర్తి..**



ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ డా. మల్లురవి కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి.సికింద్రాబాద్ డివిజన్లోని డోర్నకల్ , హైదరాబాద్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ మధ్య కొత్త లైన్ కు సంబంధించిన సర్వే పూర్తయినట్లు ఎమ్మెల్యే తెలిపారు.దీని ద్వారా గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ సింగరేణి కాలరీస్ నుండి థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు ముడి పదార్థాల సరఫరాకు ఈ లైను ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.డోర్నకల్ స్టేషన్ సికింద్రాబాద్ విజయవాడ లైన్ మరియు మర్రిపేట్ దక్షిణ మధ్య రైల్వే లో సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి, సికింద్రాబాద్, డోనా9 సమీపంలోని శ్రీరామ్నగర్ స్టేషన్ వరకు రైల్వే సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ రైలు మార్గం యొక్క సుమారు పొడవు 304 కిలోమీటర్లు ఉండబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ నిర్మాణం పూర్తి సమయం సుమారు ఐదు సంవత్సరాలు పట్టవచ్చునని ఆయన తెలిపారు.ఈ లైన్ ప్రాంతీయ ప్రాంతాలను చేస్తూ తెలంగాణలోని నైరుతి భాగాన్ని ఈశాన్య ప్రాంతాలను అనుసంధించడంతో తెలంగాణ ప్రాంతంలో సామాజిక ఆర్థిక అభివృద్ధిని కూడా మెరుగుపడుతుందన్నారు
ఈ లైన్ సింగరేణి కాలరీస్ ల నుండి కర్ణాటకలోని విద్యుత్ ప్లాంట్లకు, రాయచూర్ టిపిఎస్ ఎమ్మారైస్ టిపిఎస్ లకు మధ్య దూరాన్ని తగ్గిస్తుందన్నారు.వనపర్తి పట్టణ గుండా వెళ్లే ఈ రైలు మార్గం ద్వారా ఈ ప్రాంతం సైతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ శ్రీ గౌష్ ఆలం

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయము న్యూస్**



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం స్పెషల్ బ్రాంచ్ ఎస్ బి, కార్యాలయం యొక్క నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.
ఇంతకుముందు పోలీస్ కమీషనర్ నివాసం పైన ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ. నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతిభద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.నూతన భవనంలోకి మారిన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి , విజయకుమార్, మాధవి, యాదగిరిస్వామి,వాసాల సతీష్ , శ్రీనివాస్ లతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మిక, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి.

**గవరపాలెం ఎస్ ఈ ఆఫీస్ వద్ద ధర్నా...**

**ఏపీ విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటి వెళ్ళడి.**

**ఉదయం న్యూస్ అల్లూరి**




పాడేరు :ఈరోజు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, ఎలక్ట్రిసిటీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా విద్యుత్ ఎస్ఈ కార్యాలయం ఎదురుగా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ స్ట్రగుల్ కమిటీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వేపాడ.సత్యనారాయణ,
ఉపాధ్యక్షులు పి.చంద్రశేఖర్, కార్యదర్శి ఆర్.సత్యారావు, మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కార్మికులందరూ ఐక్యంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఒక్కటిగా నిలిచారని.విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలనేది చిరకాల కోరిక, న్యాయమైన డిమాండ్ దానికి ఉన్న అడ్డంకులు ఏమీ లేవని, కాంట్రాక్టర్లు రద్దుచేసి విద్యుత్ సంస్థ నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల సంస్థకు 192 కోట్లు మిగులుతాయి, వేతన వ్యత్యాసాలను సవరించవచ్చు, పీస్ రెట్ వర్కర్లకు కనీస వేతనం చెల్లించవచ్చు సంస్థకు కూడా ప్రయోజనమే .
వాటికున్న అడ్డంకులు ఏమిటో ప్రభుత్వం, యాజమాన్యం చెప్పాలి. విద్యుత్ సంస్థలో 26 వేల మంది కాంటాక్ట్ , పీసి రేటు కార్మికులు ఉన్నారని వీరిని రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయడం లేదని తెలంగాణలో సంస్థలో విలీనం చేశారని మన రాష్ట్రంలో విలీనం చేయకపోవడం వలన ప్రతి ఏటా సంస్థ 200 కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు దోచిపెడుతుందని, విద్యుత్ సంస్థలో ఒకే రకమైన పని చేస్తున్న వాళ్లకి జీతాల్లో చాలా వ్యత్యాసం ఉందని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణలో భాగంగానే కార్మికుల పర్మినెంట్ చేయడం లేదని. పర్మినెంట్ కార్మికుల వేతన ఒప్పందం చేయాలని నాలుగు బియ్యాల నేటికీ చెల్లించలేదని ప్రమాదాల్లో అనేకమంది మరణిస్తున్నారని వీరికి కోటి రూపాయలు బీమా కల్పించాలని. సచివాలయం లైన్ మాన్ లగా ఉన్న జేఎల్ఎం టు లను సంస్థల విలీనం చేయాలని చేయకుండా జీతాలు విద్యుత్ సంస్థ నుండి చెల్లిస్తూ పని మండల అభివృద్ధి అధికారులు చెబుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని కావున జేఎల్ఎం అందర్నీ సంస్థల విలీనం చేసి ప్రమోషన్లు ఇవ్వాలని, సబ్ స్టేషన్ సిబ్బందికి డాక్టర్ కార్మికులకు నేరుగా ప్రభుత్వ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంతో జరుగును చర్చలు విజయవంతం కాకపోతే భవిష్యత్
సమ్మెకు
విద్యుత్ రంగా కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివి. శ్రీనివాసరావు, అర్ .శంకరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పి శ్రీనివాసరావు, దార అప్పారావు, కే రవికుమార్ నర్సీపట్నం డివిజన అధ్యక్షులు నాగ అప్పారావు కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు, ఎన్ అవతారం, మురళి, శివకేశవ ,అశోక్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలో జరిగింది.

## ఆటో వాలకు హరీష్ అన్న ఆత్మీయ భరోసా:

**సిద్దిపేట బ్రాండ్ అంబాసిడర్లకు అండగ హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఆటో కార్మికుల కుటుంబానికి పెద్దన్న గా హరీష్ రావు
ఆటో క్రెడిట్ కో ఆపరేట్ సొసైటీ ఏర్పాటు చేసి 15 మంది ఆటో కార్మికుల కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం.ఇప్పటికి 15 మంది చనిపోయిన కార్మికుల కుటుంబాలకు 2లక్షల చొప్పున 30 లక్షల రూపాయ భీమా అందజేసిన హరీష్ రావు. స్వంత ఇంటి స్థలం బ్యాంక్ లో తాకట్టు పెట్టి సొసైటీ ఏర్పాటు చేసి ఆటో కార్మికులకు అండగా నిలుస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు.ఇటీవల మృతి చెందిన ఆటో కార్మికుడు నర్సింలు కుటుంబానికి 4లక్షలు ఇన్సూరెన్స్ చెక్ అందజేసిన హరీష్ రావు.సిద్దిపేట అభివృద్ధి కి బ్రాండ్ అంబాసిడర్లు ఆటో కార్మికులని హరీష్ రావు సిద్దిపేట ఆటో డ్రైవర్స్ కి పేరిచ్చారు. రెక్కాడితో కానీ డొక్కాడని పరిస్థితి ఆటో కార్మికులది అని..అలాంటి ఆటో కార్మికుల శ్రేయస్సు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట లో,ఆటో వాల కు హరీష్ అన్న ఆత్మీయ భరోసా, గా ఆటో కో ఆపరేట్ సొసైటీ ని ఏర్పాటు చేశారు. ఈ సొసైటీ కి గౌరవ అధ్యక్షునిగ పార్టీ సీనియర్ నాయకుడు పాల సాయిరాం అధ్యక్షునిగా నియమించి కార్మికుల బాగోగులు బాసటగా నిలుస్తున్నారు హరీష్ రావు. ఆర్థిక స్థోమత లేక అప్పులు తెచ్చుకొని మళ్ళీ కట్టలేని పరిస్థితి ఆటో ను కుదవేట్టి ఆర్థిక సతమతం అవుతున్న కార్మికులకు అండగ ఉండాలని హరీష్ రావు. తన స్వంత ఇంటి స్థలాన్ని బ్యాంక్ లో పెట్టి తాకట్టు పెట్టి కార్మికులకు ఇన్సూరెన్స్ చేపించారు, అదేవిదంగా వారికీ ఆర్థికంగా అవసరం ఉన్నప్పుడు డబ్బులు తీసుకొనే వెసులుబాటు ను కలిపించి కార్మికుల కుటుంబాలకు చేయూత నిస్తున్నారు. అదేవిదంగా ప్రమాదవషాత్తు ఆటో కార్మికుడు మరణిస్తే 4లక్షలు, సహజంగా మరణిస్తే ఇన్సూరెన్స్ వచ్చే విధంగా చేశారు. ఇలా ఈ సొసైటీ ఏర్పాటు అయినప్పటి నుండి 15 మంది కుటుంబాలకు 2లక్షల చొప్పున 30లక్షలు చెక్కులను అందజేశారు.




## కొలిమిగుండ్లలో ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన...

**కొలిమిగుండ్ల అక్టోబర్ 17(ఉదయం న్యూస్):**

కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శుక్రవారం నాడు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు తోళ్ల నాగాంజనేయ, గోపాల్ గారి దస్తగిరి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలివచ్చి ఆర్టీసీ బస్టాండ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సుప్రీంకోర్టు జడ్జి బి.ఆర్ గవాయిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ నాయకులు తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం వారు రెవెన్యూ అధికారులు నాగరాజు, వీఆర్వో ప్రసాద్ రెడ్డి, భాస్కర్ రెడ్డిలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత న్యాయవాదులు మందా విజయ్, బూడిదిన్నె దస్తగిరి, ఇంకా ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా ప్రపంచ అనస్థీషియా దినోత్సవం

### నంద్యాల అనస్థీషియా వైద్యుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహణ

### వైద్య రంగ పురోగతిలో అనస్థీషియా వైద్యులదే కీలక పాత్ర: డాక్టర్ రవి కృష్ణ

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




ప్రపంచ అనస్థీషియా దినోత్సవాన్ని గురువారం రాత్రి ఇండియన్ అనస్థీషియా సొసైటీ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, ఐఎంఏ నంద్యాల సహకారంతో స్థానిక మధుమణి సమావేశ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఇండియన్ అనస్థీషియా సొసైటీ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మధుసూదన రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డ రాజంపేటకు చెందిన డాక్టర్ బాలరాజు, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు లు విశిష్ట అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నంద్యాలలో ఉన్న అనస్థీషియా వైద్యులు అనస్థీషియా పితామహుడు విలియం థామస్ గ్రీన్ మార్టన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ 1846 అక్టోబర్ 16వ తేదీ అమెరికా మాసచూసేట్స్ నగరంలో విలియం థామస్ గ్రీన్ మార్టన్ మొట్టమొదటిసారిగా మత్తుమందు అనస్థీషియా ఇచ్చి ఆపరేషన్ చేయడం జరిగిందని అందువలన అక్టోబర్ 16 ప్రపంచవ్యాప్తంగా అనస్థీషియా దినోత్సవం నిర్వహిస్తున్నారు అని తెలిపారు. వైద్య రంగ పురోగతిలో అనస్థీషియా వైద్యుల దే కీలక పాత్ర అని అన్నారు. డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో దాదాపు 30 మంది అనస్థీషియా వైద్యులు సేవలు అందిస్తున్నారని తద్వారా ఎంతో క్లిష్టమైన శస్త్ర చికిత్సలు కూడా నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా నంద్యాలలోనే ప్రజలు చేయించుకోవడానికి ఆస్కారం ఏర్పడిందన్నారు. డాక్టర్ బాలరాజు, డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ అనస్థీషియా రంగంలో వచ్చిన వినూత్న మార్పులు, ఉపయోగిస్తున్న అధునాతన పరికరాలు వైద్య ఆరోగ్య రంగాన్ని ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రభావితం చేసిందన్నారు. ఈ సందర్భంగా నంద్యాల మొట్టమొదటి అనస్థీషియా వైద్యులు డాక్టర్ రవికృష్ణ, సీనియర్ అనస్థీషియా వైద్యులు శాంతిరాం వైద్య కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ శేష ఫణి, డాక్టర్ మధుసూదన రెడ్డి, మహిళా అనస్థీషియా వైద్యులలో సీనియర్ అయిన డాక్టర్ మాధవీ లను ఐఎంఏ నంద్యాల శాఖ తరపున ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా" ఆపరేషన్ థియేటర్ బయట అనస్థీషియా వైద్యుల పాత్ర" పై డాక్టర్ నాగరాజా రెడ్డి,"అనస్థీషియా రంగంలో కృత్రిమ మేధ వినియోగంపై " డాక్టర్ రవితేజ మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు. సదస్సులో ప్రసంగించిన వీరికి ఐఎంఏ నంద్యాల జ్ఞాపికలు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, ఐఎంఏ నంద్యాల శాఖ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,కార్యదర్శి డాక్టర్ పనీల్ కుమార్, అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు

## సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలిలి లిఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకుల డిమాండ్




**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

భారతదేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు నంద్యాల జిల్లా ఆత్మకూరు పట్టణంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి భాషపోగుల దరగయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మదనపల్లె బుజ్జి, ఎమ్మెపి జిల్లా ప్రచార కార్యదర్శి కాటేపోగు నాగయ్య, ఎమ్మెస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బి.చిన్న వెంకటరమణ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు చిలుక రాబిన్ సన్ మాదిగ హాజరయ్యారు. ఆత్మకూరు అంబేద్కర్ సర్కిల్ నుండి గౌడ్ సెంటర్ మీదుగా మండల తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన కార్యక్రమం చేపట్టి ఇంచార్జి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు మాట్లాడుతూ.. సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బి.ఆర్ గవాయి పై దాడి చేసిన న్యాయవాది రాకేష్ కిషోర్ శిక్షించాలని పేర్కొన్నారు. దళితుల ఆత్మగౌరవంపై దెబ్బతీసే విధంగా ప్రవర్తించరని అన్నారు. దళితులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధాల సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉద్యోగాలు కల్పిస్తామని దొర్నిపాడు ప్రజలతో 50 కోట్లకు పైగా దండుకొని మోసం చేసిన హెల్ప్ అండ్ హెల్త్ నిర్వాహకులు

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

ఉద్యోగాల పేరిట మోసం దొర్లిపాడు ప్రజల విలవిల గ్రామం మొత్తం మీద ఐదు వేల మంది బాధితులు దాదాపు నూట యాభై కోట్లకు పైగా దండుకొని మోసం చేసి చేతులెత్తేసిన హెల్త్ అండ్ హెల్త్ అండ్ వెల్త్ నిర్వాహకులు పరారీలో నిందితులు ఐదు రోజులుగా దొర్నిపాడు రోడ్డు పైన కొనసాగుతున్న బాధితుల నిరసన దీక్ష ఐదవ రోజు దీక్షలో పాల్గొని బాధితులకు మద్దతు ప్రకటించి సంఘీభావం ప్రకటించిన సిపిఐ నాయకులు నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ ఆళ్లగడ్డ పార్టీ కార్యదర్శి కె భాస్కర్, ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్ ఏఐవైఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శి నాగరాముడు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఈ సందర్భంగా సిపిఐ నంద్యాల జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య ప్రభుత్వాలు తీర్చనంతవరకు ఇలాంటి మోసాలు జరుగుతూనే ఉంటాయని ప్రజలను మోసం చేసే కంపెనీలు పుట్టుకొస్తుంటాయని బాధితులకు కచ్చితంగా న్యాయం జరిగే తీరాలని అన్నారు ప్రతి ఒక్కరూ ఇల్లు తాకట్టు పెట్టి బంగారం తాకట్టు పెట్టి డబ్బులు కట్టారు బాధితులకు డబ్బులు తిరిగి చెల్లించకపోతే గృహాలు బ్యాంకులో తనఖ పెట్టి రుణాలు తెచ్చిన బ్యాంకుల లో రుణాలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలు దాకా వస్తుందని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని కావున తక్షణమే నిందితులను అదుపులోకి తీసుకొని బాధితులకు న్యాయం జరిగేలా తిరిగి వారి డబ్బు పైసా తో సహా తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు

## కొత్తపల్లి మండల కార్యాలయము ముందు నిరసన

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




కార్యక్రమాన్ని నిర్వహించిన MRPS.& MSP కొత్తపల్లి మండల అనుబంధ సంఘాల నాయకులు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ BR గావాయి""" గారిపై దాడి విషయం లో పద్మ శ్రీ మంద క్రిష్ణ మాదిగ అన్న గారి ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా ఇన్చార్జి మరియు జాతీయ నాయకుడు మున్నంగి నాగరాజు మాదిగ అన్న గారి సూచనల మేరకు శుక్రవారం రోజు అనగా 17బి10బి2025 న నంద్యాల జిల్లా కొత్తపల్లి మండల కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని కొత్తపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ నుంచి నిరసన ర్యాలీగా వెళ్లి ఎమ్మార్వో కార్యాలయంలో మండల ఆర్ఐ మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ నిరసన కార్యక్రమంలో భాగంగా: MRPS & MSP అనుబంధ సంఘాల నాయకులు నంద్యాల జిల్లా కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు మిట్ట కందాల రామకృష్ణ మాదిగ. కొండపోగు నాగరాజు మాదిగ, కనక నాగన్న మాదిగ, ధనుంజయ మాదిగ, స్వాములు మాదిగ, మండల అధ్యక్షుడు చిన్న స్వాములు మాదిగ, జీవరత్నం మాదిగ, తదితర గ్రామాల నుంచి వచ్చిన ఎంఆర్పిఎస్ ఎంఎంఎస్పీ అనుబంధ సంఘాల గ్రామ నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగినది. జై మాదిగ జై మందకృష్ణ మాదిగ"""""""

## నంద్యాల ప్రభుత్వ హాస్పటల్‌లో క్రిటికల్ కేర్ యూనిట్ కు శంకుస్థాపన చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాలప్రతినిధి ఉదయం న్యూస్**

నంద్యాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా, నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న క్రిటికల్ కేర్ యూనిట్ కు ఈ రోజు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు అత్యవసర, క్లిష్ట పరిస్థితుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ఉద్దేశించిన ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ను ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక వైద్య సౌకర్యాలను జిల్లా కేంద్రమైన నంద్యాలలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతోందని తెలిపారు. ఈ నూతన క్రిటికల్ కేర్ యూనిట్ అందుబాటులోకి వస్తే, అత్యవసర చికిత్స అవసరమయ్యే రోగులకు మెరుగైన వసతులు, ప్రత్యేక చికిత్సలు ఇక్కడే అందించడానికి అవకాశం ఉంటుందని, తద్వారా స్థానిక ప్రజలు మెరుగైన వైద్య సేవలు కోసం ఇతర నగరాలకు వెళ్లవలసిన అవసరం తప్పుతుందని వివరించారు. ఈ క్రిటికల్ కేర్ యూనిట్ ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, డాక్టర్ సోహెల్, కౌన్సిలర్లు శ్రీదేవి, జైనాబి, ఖండే శ్యామ్ సుందర్ లాల్, మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవ్, కామిని మల్లికార్జున, ప్రముఖ పారిశ్రామికవేత్త పబ్బతి వేణు, బ్యాంకు తిమ్మయ్య, జెపి , వేద సాయినాథ్, మున్నా, నాగేశ్వరరావు, విజయ గౌరీ, పద్మ, జోష్ణ, భారతి, నాగరత్నమ్మ , గుద్దేటి వెంకటేశ్వర్లు, సాయిరాం, ఎబినేజర్, కోమలి మధు, శ్రీకాంత్ నాయుడు , జోసెఫ్ , దూదేకుల దస్తగిరి , తోటరామయ్య, కాజా శంకర్ తదితరులు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య కళాశాల ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఈనెల రేపు అనగా 18వ | తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బందును జయప్రదం చేయండి




**ఉదయం న్యూస్ వనపర్తి**

నాగన్న మౌని చెన్నా రాములు బిసిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు" న్యాయం కోసం బి. సి. బంద్" జయప్రదం చేయండి ... BCF

ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బి.సీ. జేఏసీ ఆధ్వర్యంలో జరిగే " బీసీ బంద్ " జయప్రదం చేయండి ! బీసీలకు విద్యా ఉద్యోగ ఉపాది , రాజకీయరంగంలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలని . గత 78 సంవత్సరాలుగా బీసీలు నష్టపోయారు గనుక కేంద్ర ప్రభుత్వం వెంటనే బీసీ బిల్లును ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించి చట్టబద్ధమైన రిజర్వేషన్లు ఇవ్వాలని జరుగుతున్న ఇబ్బందులు జయప్రదం చేయాలని బీసీలు మహిళలు విద్యార్థి యువకులు అందరూ జయప్రదం చేయాలని ఎస్సీ ఎస్టీ ఆదివాసీ మైనారిటీలు మరియు అగ్రకుల పేదలు అందరూ బీసీ బందుకు మద్దతు తెలియజేయాలని వెనుకబడిన కులాల సమాఖ్య బీసీ ఫెడరేషన్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాము . నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ BCF రాష్ట్ర అధ్యక్షులు.

## నేడు తెలంగాణ బంద్..వారికి డీజీపీ స్ట్రాంగ్ వార్నింగ్.!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయము న్యూస్**





నేడు వివిధ పార్టీలు తలపెట్టిన బంద్ కార్యక్రమాన్ని శాంతియుతంగా జరుపుకోవాలని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. బంద్ పేరుతో అవాంచనీయ సంఘటనలకు గానీ, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు గానీ పాల్పడినట్లయితే చట్టం ప్రకారం కఠినంగా వ్యవహరిస్తామని డిజిపి అన్నారు. పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తాయని, బంద్ సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని డిజిపి సూచించారు. సాధారణ ప్రజలకు సమస్యలు ఎదురవకుండా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. కాగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం బీసీ సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌కు అధికార కాంగ్రెస్ పార్టీ సహా, బీజేపీ, బీఆర్ఎస్ మద్దతు తెలిపాయి. అటు సుప్రీంకోర్టులో తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి బిగ్ షాక్ తగిలింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చడంతో, పాత రిజర్వేషన్ల ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

## 'శ్రీ కృష్ణదేవరాయల వర్ధంతి వేడుకల్లో జనసేన నేత సుంకర శ్రీనివాస్ నివాళి"

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



శ్రీ కృష్ణదేవరాయలు వర్ధంతి సందర్భంగా, కడప నగరంలోని కృష్ణ సర్కిల్ వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్దకి లిజనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్, కడప నగర అధ్యక్షుడు బోరెడ్డి నాగేంద్ర, జి.టి కుమార్, చార్లెస్, సుమన్, నరసింహులు, రాజకీయ కార్యదర్శి ఫ్రాన్సిస్, ఆలీ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకోం...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




వెల్త్ అండ్ హెల్త్ పేరుతో ప్రజలను నమ్మించి మోసగించిన రాజారెడ్డి, మహేష్ రెడ్డి, వీరారెడ్డి వీరందరూ నాలుగు సంవత్సరాల నుండి ఈ కంపెనీ పెట్టి ప్రజలను మోసం చేస్తున్నారని ఇప్పుడు రీసెంట్ గా డబ్బులు పడకపోవడంతో ప్రజలందరూ బయటకు వచ్చి ధర్నాకు దిగారని గత రెండు నెలల క్రితం అనంతపూర్ లో వీరారెడ్డి పై కేసు నమోదు కాగా ఆళ్లగడ్డ డిఎస్పి గారు విచారించగా ఇదే దొర్నిపాడు గ్రామానికి చెందిన ప్రజలు ఆయన దేవుడు మాకు ఎటువంటి ఇబ్బంది లేదు అంటూ తీసుకొని వెళ్లి మళ్లీ అప్పటినుంచి రెండు నెలల్లోనే 300 మందికి పైగా డబ్బులు కట్టించడం జరిగిందని అదేరోజు డిఎస్పి గారు ఇలాంటి మాయ మాటలు నమ్మవద్దని చెప్పగా ఎవరు పట్టించుకోలేదని తెలిపారు...వైసిపి నాయకులు మహేష్ రెడ్డి టీడీపీలో ఉన్నారంటూ అంటున్నారు, మరి వీరారెడ్డి రాజారెడ్డి వైసీపీలో లేరా ఈరోజు మహేశ్వర్ రెడ్డి సభ్యత్వం పార్టీ నుంచి రాజీనామా చేయించడం జరిగింది మరి మీరెందుకు వైసీపీ నుంచి వారిని రాజీనామాలు చేపించలేకపోతున్నారు, అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని ఏదైనా ఉంటే బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని అనవసరంగా ఇలాంటి వాటిని రాజకీయం చేయొద్దని తెలిపారు...మీరు నిజా నిజాలు నిరూపిస్తే మా ఎమ్మెల్యే గారు పార్టీ నుంచి రాజీనామా కైనా సిద్ధంగా ఉన్నారని మీరు నిరూపించలేక పోతే కచ్చితంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారికి క్షమాపణ చెప్పాలని, దీనిపై కచ్చితంగా తగిన చర్యలు తీసుకుంటామని టిడిపి నాయకులు భూమా అభిమానులు ఊరుకునేదే లేదని తెలియజేశారు..బాధిత కుటుంబాలకు న్యాయం జరగాలంటూ మాట్లాడుతున్నారు, మీరు అక్కడికి వెళ్లి ఎందుకు పరామర్శించడం లేదు వాళ్ళను అని మేము ప్రశ్నిస్తున్నాము, మా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు ప్రజల మనిషి అని, మీరు మాట్లాడిన ప్రతి మాట అవాస్తవమేనని తెలియజేశారు....ఈ ప్రెస్ మీట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గారు, ఆళ్లగడ్డ మండల కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డి, చాగలమర్రి మండలం కన్వీనర్ కరిమద్ధ్యల నరసింహారెడ్డి, ఆళ్లగడ్డ మున్సిపల్ కౌన్సిలర్ హుస్సేన్ భాష, పడకండ్ల టిడిపి లీడర్ బద్రి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు...

# బాణాసంచాలు పేల్చే సమయంలో ప్రజలు జాగ్రత్తలను పాటించాలి

**భారత ప్రభుత్వం నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలి. తుగ్గలి తహసిల్దార్ రవి.**



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచాలు కాల్చే సమయంలో ప్రజలు పలు జాగ్రత్తలను తీసుకోవాలని తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు. శుక్రవారం రోజున స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం దీపావళి పండుగ నిర్వహణలో భాగంగా ప్రజలను ఉద్దేశించి పలు మార్గదర్శకాలను జారీ చేసిందని ఆయన తెలియజేశారు.ప్రజలు లైసెన్స్ కలిగిన అమ్మ కదారుల వద్దని బాణాలు కొనుగోలు చేయాలని,బాణాసంచా వినియోగాన్ని ఎల్లప్పుడూ పెద్దలు పర్యవేక్షించాలని,బాణాసంచాపై ముద్రించబడిన జాగ్రత్తలను కచ్చితంగా పాటించాలని,అదుపుతప్పి మంటలు చెలరేగినప్పుడు మంటలు అర్పడానికి ఎల్లప్పుడూ నీటిని అందుబాటులో ఉంచుకోవాలని,గాలిలో ఎగిరే బాణాసంచాను సురక్షితంగా ల్యాండింగ్ జోన్ నందు కాల్చాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఆయన తెలియజేశారు.అదేవిధంగా రాత్రి 10 నుండి ఉదయం 6 గంటల మధ్య శబ్దాలను వెలువర్చే బాణాసంచాలను పేల్చరాదని,బాణా సంచాలను చేతిలో పట్టుకుని పేల్చరాదని,ఇంటి లోపల బాణాసంచాలను వినియోగించరాదని, రహదారులలో కాకుండా బహిరంగ ప్రదేశాలలో బాణాసంచాలను కాల్చాలని,నకిలీ బాణాసంచాలను వినియోగించరాదని,పిల్లలను ఒంటరిగా బాణసంచా కాల్చడానికి అనుమతించవద్దని,వృక్షాల వద్ద మరియు కరెంటు తీగల వద్దా బాణ సంచాలను పేల్చరాదని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తహసిల్దార్ రవి తెలియజేశారు.కావున ప్రజలందరూ ప్రభుత్వం జారీ చేసిన నియమనిబంధనలను పాటించి దీపావళి పండుగను అహ్లాద వాతావరణంలో జరుపుకోవాలని ప్రజలకు తుగ్గలి తహసిల్దార్ రవి తెలియజేశారు.

# దీపావళి విశిష్టతపై విద్యార్థులకు అవగాహన

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలిలో గల సాధన విద్యానికేతన్ పాఠశాల యందు దీపావళి విశిష్టతపై విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు.శుక్రవారం రోజున సాధన విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు విద్యార్థుల చేత దీపం ఆకారంలో విద్యార్థులను కూర్చోబెట్టి పాఠశాల కరస్పాండెంట్ దండు భాస్కర్ యాదవ్ విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి విశిష్టత వివరించారు.చీకటి పై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను నిర్వహించుకుంటారని విద్యార్థులకు తెలియజేశారు.ఈ దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీదేవికు ప్రత్యేక పూజలను నిర్వహిస్తారని విద్యార్థులకు తెలియజేశారు.ముఖ్యంగా సీతను అపహరించిన రావణాసురుడుని శ్రీరాముడు సంహరించి అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు ప్రజలు బాణా సంచాలను పేల్చి పండుగను జరుపుకోవడంతో,దీనిని ఆనవాయితీగా తీసుకున్న ప్రజలు ప్రతి ఏటా దీపావళి పండుగను నిర్వహిస్తున్నారని ఆయన విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థినివిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



ఈరోజు చాగలమర్రి మండలంలోని చాగలమర్రి మూడవ రైతు సేవా కేంద్రం నందు స్థానిక మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ గారు మరియు శాస్త్రవేత్త సతీష్ కుమార్ ఏరువాక కేంద్రం, కర్నూలు గారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు ఎరువులు యాజమాన్యం మరియు జీవన ఎరువుల ఆవశ్యకత గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో సమగ్ర ఎరువుల యాజమాన్యం ద్వారానే పంట పెట్టుబడి తగ్గించి మంచి దిగుబడి సాధించడంతో పాటు నేల ఆరోగ్యం కాపాడుకోవడమే మన ముందు తరాలకు మనమిచ్చే బహుమతి. కేవలం రసాయనిక ఎరువులు మాత్రమే వాడకుండా పచ్చి రొట్టె ఎరువులు, జీవన ఎరువుల వాడకం వలన నేల ఆరోగ్యం దెబ్బతినకుండా మంచి దిగుబడి సాధించవచ్చును.జీవన ఎరువులు అనేవి పొడిరూపంలో లేదా ద్రవ రూపంలో ఉన్న ముఖ్యమైన ఉపయోగ కరమైన సూక్ష్మజీవులను కలిగి ఉండి విత్తనానికి కలిపి లేదా నేలలో వేసే ఎరువులు. ఈ జీవన ఎరువుల్లో ఉండే ఉపయోగకరమైన సూక్ష్మజీవులు మొక్క వేరు బుడిపెల్లోకి లేదా వేరు మండలంలోకి ప్రవేశించి మొక్కలకు అవసరమైన పోషకాలను అందుబాటులోకి తెచ్చి మొక్క పెరుగుదలకు తోడ్పడతాయి.జీవన ఎరువులను వాటి క్రియాశీలతను మరియు వాడే విధానాన్ని బట్టి 1.నత్రజనిని స్థిరీకరించే జీవన ఎరువులు, 2. భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందించే సూక్ష్మజీవులు, 3. పొటాషియంను మొక్కలకు అందించేవి.జీవన ఎరువుల వల్ల ఉపయోగాలు :సాధారణంగా దిగుబడులు 10-20 శాతం వరకు పెరుగుతాయి.20-25 శాతం నత్రజని, భాస్వరం ఎరువుల వాడకాన్ని తగ్గించవచ్చు.రైతుకు ఎరువుల ఖర్చు తగ్గుతుంది.జీవన ఎరువు ధర, లాభాల నిష్పత్తి అధికంగా ఉంటుంది.జీవన ఎరువులు వాడకంలో జాగ్రత్తలు :జీవన ఎరువుల వేడి, వెలుతురు గల ప్రదేశాల్లో నిల్వ ఉంచరాదు.జీవన ఎరువులను పురుగు మందుల్లోను, రసాయనిక ఎరువుల్లోను కలిపి వాడకూడదు.
జీవన ఎరువులు మరియు సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల పురుగు మందుల అవశేషాలు లేని నాణ్యమైన ఆహారాన్ని పొందవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ. ఓ లు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఇతర రైతులు పాల్గొన్నారు.



# ఉద్యోగాలు ఇస్తామని 150 కోట్లు రూపాయలు వసూలు చేసుకుని పరారైన హెల్త్ అండ్ వెల్త్ సంస్థ యజమానులను కఠినంగా శిక్షించాలి.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఉద్యోగాల కోసం ఒక్కొక్కరు మూడు లక్షల 50 వేల రూపాయల వరకు సుమారు 5000 మందితో కోట్ల రూపాయలు వసూలు చేసుకుని పారిపోయిన ఉమామహేశ్వర్ రెడ్డి, అంతపూ రాజారెడ్డి, బాచిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి గార్లను వెంటనే అరెస్ట్ చేసి, వారి నుండి డబ్బులు రికవరీ చేసి, బాధితులందరికి వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేసిన సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్ గారు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. రామచంద్రుడు, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, భారత ప్రజాతంత్ర యువజన సంఘం నాయకులు శివ , మనోహర్, శ్రీమన్నారాయణ గార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తుర్నిపాడు లో జరుగుతున్న బాధితుల దీక్షలో మాట్లాడాలి. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి కల్పించకపోవడం వల్లనే, నిరాశ నిస్పృహలకు లోనైన చాలామంది యువకులు మధ్య దళారులపై ఆధారపడి, ఈ రకంగా మధ్య దళారులకు లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చుకున్నారని, పొలాలు, ఇండ్లు, భార్యా పిల్లల బంగారు ఆభరణాలు తాకట్టుపెట్టి అధిక వడ్డీలకు అప్పులు చేసుకుని ఉద్యోగాలు వస్తాయని ఆశపడి డబ్బులు చెల్లిస్తే నేడు నట్టేట ముంచేసి పారిపోయారు. యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైనందువల్ల దొర్నిపాడు లో జరిగిన సంఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని, అందుకోసం దోషులను వెంటనే శిక్షించి వారి నుండి డబ్బులు రికవరీ చేసి బాధితులకు అందేలా ప్రణాళిక రూపొందించాలని, ఎందుకు ప్రభుత్వ యంత్రాంగం శిబిరం వద్దకు వచ్చి తగిన హామీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. బాధితులు చేసే అన్ని రకాల పోరాటాలకు సిపిఎం పార్టీ అండదండలాగా ఉంటుందని, బాధితులు కూడా రాజకీయాలకు బెదిరిపోకుండా ఐక్యంగా ఉండాలని సమస్య పరిష్కారం అయ్యేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని పాలకపక్షం ప్రతిపక్షం నాయకులు కూడా బాధితులకు న్యాయం జరిగే వరకూ అండదండగా నిలవాలని కోరారు.



# నేడు తెలంగాణ రాష్ట్రం బంద్? బస్సులు నడప వద్దు షాపులు తెరవ వద్దు:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

బీసీ రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ నేడు తలపెట్టిన రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ జేఏసీ పిలుపునిచ్చింది.బస్సులు నడప వద్దు విద్యాసంస్థలు తెరవవద్దు వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ చేయాలని కోరింది. గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద బంద్?కు సంబంధించిన వాల్ పోస్టర్?ను జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య , వైస్ చైర్మన్ వీజీఆర్ నారగొని, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ , కో చైర్మెన్ రాజారామ్ యాదవ్ కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ బంద్ తో బీసీల సెగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా బీసీలు కదిలిరావలని పిలుపునిచ్చారు. ఆర్టీసీ యాజమాన్యంతో పాటు, విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించాలని కోరారు.బంద్ కు మద్దతుగా అన్ని రాజకీయ పార్టీ నాయకులను కలుస్తాము అన్నారు. మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదుఅన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు, జేఏసీ నాయకులు గుజ్జ కృష్ణ , గుజ్జ సత్యం, కుందారపు గణేష్ చారి, కుల్కచర్ల శ్రీనివాస్, వేముల రామకృష్ణ , నీల వెంకటేశ్, శ్యామ్ కుర్మ , విజయ్, లింగం గౌడ్, జిల్లపల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.



# మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం పెన్నం సుధాకర్ వర్గం అనగా ఈరోజు ఆళ్లగడ్డ పట్టణం నందు సాక్షి మీడియా పట్ల జరుగుతున్నటువంటి కూటమి ప్రభుత్వం సాక్షి ఉండకూడదని దుష్ప్రచారం చేయడం జరుగుతున్నది కాబట్టి సాక్షి విలేకరులకు మద్దతుగా మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం పెన్నం సుధాకర్ వారికి మద్దతుగా నిలవడం జరిగింది అలాగే ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది జై భీమ్ జై మాలల సంక్షేమ అభివృద్ధి సంఘం పెన్నం సుధాకర్ గారి వర్గం వర్ధిల్లాలి

# అటవీ అధికారులపై గిరిజనుల దాడి

భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫారెస్ట్ సిబ్బందిపై ఆదివాసీ పోడు రైతులు శుక్రవారం వేట కొడవళ్లతో దాడి చేశారు. కరకగూడెం మండలం అశ్వాపురపాడు గ్రామం అటవీ ప్రాంతంలో దాడి చేశారు వలస ఆదివాసీ పోడు రైతులు. పోడు భూమిలో ఆదివాసీ గిరిజనులు హార్వేస్టర్ మిషన్ ద్వారా వరి పంట కోస్తుండగా ఫారెస్ట్ అధికారులు అడ్డుకున్నారు. దీంతో అధికారులపై ఆగ్రహంతో వలస ఆదివాసీ గిరిజనులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు గోవింద్, కోటేష్‌కి గాయాలయ్యాయి. గాయాలైన అధికారులకి స్థానిక ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై అధికారులు కరకగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదివాసీ పోడు రైతులపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఫారెస్ట్ అధికారులపై దాడి చేస్తే ఊరుకునేది లేదని ఆదివాసీ పోడు రైతులని పోలీసులు హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అఖిలప్రియ



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డ పట్టణం ఎస్ వి ప్యాలెస్ వీధికి చెందిన టీడీపీ నాయకుడు,కి.శే లక్ష్మీకాంత రెడ్డి కుమారుడి వివాహానికి ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఆళ్లగడ్డలో ఘనంగా శ్రీకృష్ణదేవరాయల వర్ధంతి వేడుకలు....

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ వైపిపిఎం కళాశాల ఆవరణలో శుక్రవారం శ్రీకృష్ణదేవరాయల 497 వ వర్ధంతి వేడుకలు తాలూకా బలిజ సంఘం అధ్యక్షుడు బాలుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బలిజ సంఘ నాయకులు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు బాలుడు మాట్లాడుతూ బలిజలు ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీలు అంతా ఏకమై కలసికట్టుగా ఏకమై రాజ్యాధికారం చేతికి వచ్చేంతవరకు పోరాటం సాగించాలన్నారు. బలిజలు కూడా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు నల్లగట్ల బాలుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ జనసేన పార్టీ ఇంచార్జ్ మల్లయ్య మండల అధ్యక్షుడు పాంపల్లి మద్దిలేటి, గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఎం వి ప్రసాద్, సెక్రెటరీ అర్జీ గారి నరసింహుడు, ట్రెజరర్ సిసి రామదాసు, మాజీ ఆర్మీ సిద్ధి నారాయణ నాగలవరం ఈశ్వరయ్య ఆకుల వెంకటసుబ్బయ్య అర్జీ గారి శ్రీనివాసులు కొండపేట వీరయ్య బాచాపురం బాలయ్య నల్లగట్ల రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమం

కర్నూలు జిల్లా ఉదయం న్యూస్



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గారు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పర్యటన సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ కార్యక్రమం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి టీజీ భరత్ గారు, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు,కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి గారు,జనసేన పార్టీ అధ్యక్షుడు చింతా సురేష్ బాబు గారు,కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజు గారు,కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గారు,పలు రాష్ట కార్పొరేషన్ డైరెక్టర్లు,మరియు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేసేది మోడీ గారైతే.. ప్రతిసారీ మోసపోయేది రాష్ట్ర ప్రజలు.

కర్నూలు జిల్లా ఉదయం న్యూస్




పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి కర్నూల్ వేదికగా మోడీ గారి దీపావళి టపాకాయ తుస్సుమంది. వచ్చింది ఏపీకి.. వేసింది బీహార్ ఎన్నికల కోసం కాషాయ వేషం. బీహార్ ఎన్నికలను ప్రభావితం చేయడానికే. శ్రీశైలం మల్లన్న సాక్షిగా నీచ రాజకీయలకు తెరలేపి, మరోసారి రాష్ట్ర ప్రజలకు మోడీ గారు చేసింది ఘరానా మోసమే. మోడీ గారికి చిత్తశుద్ధి ఉంటే శ్రీశైలం మల్లన్న ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి అయినా కేంద్రం నుంచి ఇచ్చారా ? రూ.1657 కోట్లతో పెండింగ్ మాస్టర్ ప్లాన్ మీకు కనబడలేదా ? ఉజ్జయిని, వారణాసి, గంగానది కారిడార్ల అభివృద్ధిపై చూపిన ప్రేమ మల్లన్న కారిడార్ పై ఎందుకు లేదు ? శ్రీశైలం క్షేత్ర కారిడార్ నిర్మాణ పనులకు కేంద్రం నుంచి అనుమతి ఇవ్వడానికి మనసు ఎందుకు రాలేదు ? ఇది మల్లన్నకు మీరు చేసిన ద్రోహం కాదా ? 11 ఏళ్ల క్రితం తిరుపతి వేదికగా చెప్పిన పిట్టకథే మళ్ళీ చెప్పారు. ఢిల్లీకి – రాష్ట్ర రాజధానికి లింక్ పెట్టారు. అరకొర అప్పులు ఇస్తే ఢిల్లీతో అమరావతి పోటీ పడుతుందా ? అప్పులకు హామీలు ఇచ్చినంత మాత్రాన ప్రగతిలో పరుగులు పెడుతుందా ? రాజధానికి లక్ష కోట్ల అప్పులు తెస్తే రాష్ట్ర ముఖచిత్రం ఎలా మారుతుంది ? ప్రగతి ద్వారాలు ఎలా తెరుచుకుంటాయి ? ఆత్మనిర్భర్ భారత్ లో ఏపీ ఎలా కీలకం అవుతుంది ? ప్రత్యేక హోదాపై నోరు విప్పలేదు. వెనుకబడిన రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీపై ప్రకటనే లేదు. కడప స్టీల్ ఊసేలేదు. పారిశ్రామిక వాడల ఏర్పాటుపై ప్రస్తావనే లేదు. విశాఖ స్టీల్ కి భరోసా లేదు. ఎన్నికలు ముగిసిన నాటి నుంచి 4 సార్లు మోడీ రాష్ట్ర పర్యటన చేసినా విభజన హామీలపై ఒక్కమాట లేదు. వినేవాడుంటే చెప్పేవాడు మోడీ అన్నట్లు.. మోసం చేసేది మోడీ గారైతే..మోసపోయేది ప్రతిసారీ రాష్ట్ర ప్రజల వంతు అవుతుంది.

## నగర ప్రజలకు ఆహ్వానం!

ప్రతి నెల మూడవ శనివారం జరిగే స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా, "క్లీన్ ఎయిర్" అంశంపై రేపు ఉదయం 8 గంటలకు కలెక్టరేట్ నుండి రాజ్‌విహార్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతోంది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారు మరియు జాయింట్ కలెక్టర్ గారు కూడా పాల్గొంటున్నారు. అందువల్ల, నగర ప్రజలు, యువత, విద్యార్థులు హాజరై ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమంలో తమ సైకిల్‌తో భాగమవ్వాలని మనవి..ఇట్లు,మీ.. విశ్వనాథ్,కమిషనర్ %–% కర్నూలు నగరపాలక సంస్థ.

# ప్రధానమంత్రి శ్రీశైల పర్యటన విజయవంతం

**జిల్లా కలెక్టర్ రాజకుమారిని అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

నంద్యాల, అక్టోబర్ 17:-



భారత గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గురువారం శ్రీశైలం పుణ్యక్షేత్ర పర్యటన విజయవంతంగా పూర్తయిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారిని ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి నంద్యాల, కర్నూలు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ప్రధానమంత్రి పర్యటనకు సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు.కలెక్టర్ చాంబర్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పర్యటనను ఎస్ఓపీ మార్గదర్శకాలకు అనుగుణంగా సాఫల్యవంతంగా నిర్వహించామని తెలిపారు. సున్నిపెంట హెలిప్యాడ్ నుండి భ్రమరాంబ గెస్ట్ హౌస్ వరకు 10.2 కిలోమీటర్ల అటవీ ప్రాంతంలో ప్లాస్టిక్ మరియు వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. హెలిప్యాడ్ నుంచి భ్రమరాంబ గెస్ట్ హౌస్ వరకు ఉన్న 8 స్పీడ్ బ్రేకర్లను తొలగించి వాహనాలు సాఫీగా ప్రయాణించేలా చర్యలు చేపట్టామని వివరించారు. అలాగే హెలిప్యాడ్ పరిసరాలు, శివాజీ స్ఫూర్తి కేంద్రం, నందిగుడి సర్కిల్ ప్రాంతాల్లో అటవీ శాఖ రెస్క్యూ బృందాలు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. పర్యటన సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించామని, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా క్రమబద్ధంగా నియంత్రణ చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి పర్యటన సమయానికి ముందు మరియు అనంతరం కూడా భక్తులను క్యూలైన్లలో సక్రమంగా అకామడేట్ చేసి దర్శనం కల్పించడం వల్ల ఎటువంటి సమస్యలు తలెత్తలేదని పేర్కొన్నారు.ప్రాచీనమైన శ్రీశైల క్షేత్రం మహిమకు భంగం కలగకుండా, ఆలయం ఆధ్యాత్మిక వాతావరణం నిలుపుకునేలా తక్కువ మోతాదులో పుష్పాలతో అలంకరణ చేసినట్లు తెలిపారు. అప్పటి కాలంలో శ్రీశైలం క్షేత్రం ఉన్న రూపాన్ని ప్రతిబింబించేలా, అవసరమైన ప్రదేశాల్లో మాత్రమే కార్పెట్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఆలయ పుష్పాలంకరణ కోసం బెంగళూరు నుండి పూలను తెప్పించే ముందు అక్కడే నాణ్యత తనిఖీ చేయించి, పుణ్యక్షేత్రం శోభను మరింత పెంచేలా సుందరంగా అలంకరించామని వివరించారు. ప్రధానమంత్రి శ్రీశైలం పర్యటనకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను డాక్యుమెంటేషన్ రూపంలో సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని కలెక్టర్ ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, ద్వితీయ జ్యోతిర్లింగం మరియు శక్తిపీఠం అయిన శ్రీశైల పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక ఉల్లాసంతో నిండిపోయారని పేర్కొన్నారు. శ్రీశైల క్షేత్రంలోని ఆధ్యాత్మిక శక్తిని ప్రధానమంత్రి స్వయంగా అనుభవించారని ముఖ్యమంత్రి వివరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి నాయకత్వంలో ప్రధానమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. భద్రత, ప్రజా నిర్వహణ, వసతి, ట్రాఫిక్, కమ్యూనికేషన్, మీడియా సమన్వయం వంటి అన్ని విభాగాల్లో జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసిందని ఆయన ప్రశంసించారు.

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ

**భారత రాష్ట్ర సమితి అభ్యర్థి మాగంటి సునీత, మాజీ మంత్రి కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణ ముగించింది.**

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



పిటిషనర్లు చేసిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ తరపు న్యాయవాది చెప్పినందున.. ప్రత్యేకంగా ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

పిటిషనర్ల తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉన్నాయని.. ఇలా 1942కు పైగా ఓట్లను గుర్తించినట్టు కోర్టుకు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధంలేని 12వేలకు పైగా ఓట్లు జాబితాలో ఉన్నాయన్నారు. అనుమానాస్పద ఓట్లు, బోగస్ ఓట్లు, ఒకరికి ఒకటి కంటే ఎక్కువ ఓట్ల వివరాలను ఈ నెల 13న ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు.ఎన్నికల కమిషన్ తరఫున దేశాయ్ అవినాశ్ రెడ్డి వాదనలు వినిపించారు. ఓటర్ల జాబితా నిరంతర ప్రక్రియ అని, 365 రోజుల పాటు ఓటర్ల నమోదు, తొలగింపు, సవరణ జరుగుతూనే ఉంటుందని వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి సంబంధించి ఓటర్ల జాబితాను ఈ ఏడాది జులైలో ప్రచురించి అభ్యంతరాలు కోరామని ఆయన కోర్టుకు తెలిపారు. అప్పుడు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తర్వాత పిటిషనర్లు అత్యవసర పిటిషన్ దాఖలు చేశారని, ఎన్నికల కమిషన్ అభ్యంతరాలను పరిశీలిస్తున్న సందర్భంలోనూ దాఖలు చేసిన పిటిషన్‌కు విచారణార్హత లేదని వాదించారు. ఈ నెల 21వ తేదీ వరకు అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలిస్తామని... ఈ మేరకు జిల్లా ఎన్నికల అధికారిని వివరణ కూడా అడిగినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనలు పూర్తైన తర్వాత పిటీషన్లపై విచారణ ముగించినట్లు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పిటిషనర్ల ఫిర్యాదులను పరిశీలిస్తున్నామని ఎన్నికల కమిషన్ పేర్కొన్నందున ప్రత్యేక ఆదేశాలివ్వాల్సిన అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది.

## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక మాస సందర్భంగా దుపదీప నైవేద్యాలు పంపిణీ.

ఉదయం న్యూస్ శిరివెళ్ల






శిరివెళ్ల అక్టోబర్ 17 :–శిరివెళ్ల మండల పరిధిలో అన్ని గ్రామాలలో దాదాపుగా 70 దేవాలయాలలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రైవేట్ దేవాలయాలకు కార్తీక మాసంలో నిత్యం దీపం వెలగాలని ఉద్దేశంతో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ధూపదీప నైవేద్యాలు అందించడం జరుగుతుందని నంద్యాల జిల్లా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఏ నాగమల్లేశ్వర రెడ్డి తెలిపారు.

ఈ సందర్భంగా నాగ మల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం దాతల సహకారంతో ఆంధ్ర ప్రదేశ్ లో కార్తీక మాసంలో మూడు వేల దేవాలయాలకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధూపదీప నైవేద్యాలు అందించడం జరిగిందన్నారు

అలాగే ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో ఐదువేల దేవాలయాలకు కార్తీక మాస సందర్భంగా నిత్యం దీపారాధన జరగాలన్న ఉద్దేశంతో ఈ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐదువేల దేవాలయాలకు ధూప దీపనైవేద్యాలు అందించడం జరుగుతుందని నాగమల్లెస్వర రెడ్డి తెలిపారు. ప్రతి గ్రామంలో కూడా ఆధ్యాత్మిక వైభవాన్ని పెంపొందించేందుకు ఈ ట్రస్ట్ వారు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారని వారు తెలిపారు. మారుమూల ప్రాంతాలలో సైతం చిన్న చిన్న దేవాలయాలకు గత ఏడు సంవత్సరాల నుండి సుమారు 5000 దేవాలయాలకు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా శిరివెళ్ల మండలంలో దాదాపుగా 70 దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలను అందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దానధర్మచారిబుల్ ట్రస్ట్ సిరివెళ్ల మండల సభ్యులు సుబ్బరాయుడు, నరసింహ, నాగరాజు, సుబ్బారావు, గోవిందు, మహేష్, రమణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్ల తర్వాత మళ్లీ..!

**చట్ట సవరణ తర్వాత**

**ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు అవకాశం.?**

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




తెలంగాణలో ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు మార్గం సుగమమైంది. రాష్ట్ర మంత్రిమండలి తాజా నిర్ణయంతో..30 ఏళ్లుగా అమల్లో ఉన్న నిబంధనకు బ్రేక్ పడనుంది. కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వ్యక్తులు పంచాయతీరాజ్ సంస్థలు, పురపాలక సంఘాల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా పేర్కొంటూ 1994లో ఉమ్మడి రాష్ట్రంలో చేసిన చట్టం 1995 మే 31 నుంచి అమల్లోకి వచ్చింది. గత ఏడాది నవంబరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ నిబంధనను ఎత్తివేసింది. గత సంవత్సరం డిసెంబరులో దీన్ని ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సూత్రప్రాయంగా నిర్ణయించగా.. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించారు. అయితే, తెలంగాణలో సంతానోత్పత్తి రేటుపై శాస్త్రీయ ఆధారాలు లేకపోవడం, నిబంధన మార్పును కొన్ని వర్గాలు వ్యతిరేకిస్తాయనే కారణంతో ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారిని పోటీకి అనుమతించేందుకు మంత్రిమండలి నిరాకరించింది. ఇటీవల స్థానిక ఎన్నికల సందడి నేపథ్యంలో నిబంధన ఎత్తివేత కోసం మళ్లీ వినతులు వస్తున్నాయి. దీంతో తాజాగా మంత్రిమండలి ఇందుకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. ఇలా ప్రక్రియ: మంత్రిమండలి ఆదేశాల మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ అధికారులు. ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాల్లో ఈ నిబంధన ఎత్తివేతకు అనుసరించిన విధానాన్ని అధ్యయనం చేస్తారు. అనంతరం నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తారు. మంత్రిమండలి సమావేశంలో దీన్ని ప్రవేశపెడతారు. ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలుంటే అనర్హులనే నిబంధన ఎత్తివేత కోసం పంచాయతీరాజ్ చట్ట సవరణకు నిర్ణయం తీసుకుంటారు. శాసనసభ సమావేశాలు ఇప్పట్లో లేనందున ఆర్డినెన్స్ జారీ చేస్తారు. అది గవర్నర్ ఆమోదం పొందితే అమల్లోకి వస్తుంది.

ఎన్నికలు ఆలస్యమైతేనే,ఈ నెల 23న జరిగే మంత్రిమండలి సమావేశంలో స్థానిక ఎన్నికలను పాత రిజర్వేషన్లతో వెంటనే నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న పక్షంలో ఆ మేరకు ప్రక్రియ ప్రారంభమవుతుంది. సమయం ఎక్కువగా ఉండదు కాబట్టి ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ అమలు సాధ్యం కాదని..పాత నిబంధనతోనే ఎన్నికలు జరుగుతాయని అధికారవర్గాలు భావిస్తున్నాయి. ఎన్నికలు ఆలస్యమైతేనే ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు అవకాశం ఉంటుందని పేర్కొంటున్నాయి.

## ఆర్ అండ్ బి రోడ్లకు మహార్దశ

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి నియోజకవర్గం లో రహదారుల పునరుద్ధరణ కోసం 80 కోట్లు మంజూరు వనపర్తి ఎమ్మెల్యే శ్రీ మేఘారెడ్డిఫ్లాష్ ఫ్లాష్ రహదారుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదంరూ. 80 కోట్లు మంజూరుఇందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్యులు ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారువనపర్తి నియోజకవర్గ పరిధిలోని పలు రహదారుల పునరుద్ధరణకు రూ 80 కోట్ల నిధులు మంజూరనట్లు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి తెలిపారు10వేల కోట్ల రూపాయలతో 6000 కిలోమీటర్ల మేర రోడ్ల పునరుద్ధరణకు గురువారం క్యాబినెట్ ఆమోదం తెలిపిందని ఆయన అన్నారుఇందులో భాగంగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోనివనపర్తి నుంచి గోపాల్పేట ,బుద్ధారం గండి వరకు రోడ్డు పునరుద్ధరణకు రూ.51 ఓట్ల 54 లక్షల రూపాయలు మంజూరయ్యాయని ఆయన తెలిపారుఅదేవిధంగా వనపర్తి నుంచి ఆత్మకూరు రోడ్డు వనపర్తి టు రాజపేట వరకు రూ.12 కోట్ల 82 లక్షలువనపర్తి నుంచి బుద్ధారం రోడ్డు చిట్యాల మీదుగా 14 కోట్ల 68 లక్షలు నిధులు మంజరాయని ఎమ్మెల్యే పేర్కొన్నారుఇందుకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే తెలిపారు

# కర్నూలు ప్రధాని సభ విజయవంతం

**మంత్రులు, ఉన్నతాధికారులు,జిల్లా అధికారులను అభినందించిన ముఖ్యమంత్రి**




కర్నూలు, అక్టోబర్ 17:– రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న కర్నూలు లో ప్రధానమంత్రి ఆధ్వర్యంలో జరిగిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ సమావేశం విజయవంతం చేసినందుకు మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులను అభినందించారు. శుక్రవారం సాయంకాలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన కార్యాలయం నుండి మంత్రులు, ఉన్నతాధికారులు, కర్నూలు – నంద్యాల జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రధాని ఏపీలో నాలుగోసారి జరిపిన పర్యటనలో కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారని... వీటిల్లో కర్నూలులో నిర్వహించిన సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ అయ్యిందని సీఎం అన్నారు. ఈ సభ మంచి మెసేజ్ ఇచ్చిందని సీఎం అన్నారు. అన్ని శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేశారని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని సైతం పర్యటనను ఎంతో ఆస్వాదించారని సీఎం తెలిపారు. శ్రీశైలం మల్లన్న ఆలయం దర్శనంపై ప్రధాని ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని వ్యక్తం చేశారని సీఎం వివరించారు. ప్రధాని మోదీ సైతం సూపర్ జీఎస్టీ కార్యక్రమాలను అభినందించారని సీఎం చెప్పారు. జీఎస్టీ నెల రోజుల పాటు చేసిన కార్యక్రమాలపై సమగ్రంగా ఒక పుస్తకాన్ని ప్రచురించాలని సీఎం అధికారులను ఆదేశించారుఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డాఏ.సిరి, ఎస్పీ కార్యాలయం నుండి ఎస్పీ విక్రాంత్ పాటిల్,డి ఆర్ వో వెంకటనారాయణమ్మ , ఆర్డీవో సందీప్ కుమార్, కమర్షియల్ టాక్సెస్ అసిస్టెంట్ కమిషనర్ నీరజ ,డిటిసి శాంతకుమారి ,సి పి ఓ భారతి ,డిఎస్ఓ రాజా రఘువీర్ , ఏపీ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషాద్రి ,ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు, డి ఆర్ డి ఏ ,డి డబ్ల్యు ఎం ఏ ఏ పి డి లు పాల్గొన్నారు.




# సినిమాల్లో విఎఫ్ఎక్స్ కీలక భూమిక


ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఎఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే. టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా పడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయి' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త



# 23న ఓటీటీలోకి ఓజి మూవీ




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య సెప్టెంబరు 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడి అవుతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను రిలిజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్. ఇప్పుడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 23నుండి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.



## అన్ని ఉద్యోగాలు వేరు..నటన వేరు

టూమచ్ వ్యాఖ్యలపై కాజోల్ క్లారిటీ ఇటీవల సెలబ్రిటీ టాక్ షో 'టూ మచ్'లో బాలీవుడ్ నటి కాజోల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. నటీనటులు ఒత్తిడికి గురవుతారని తెలుపుతూ కార్పొరేట్ ఉద్యోగస్థులతో పోల్చారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా ఆమె తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. ప్రతి వృత్తిని తాను గౌరవిస్తానని తెలిపారు. అన్ని ఉద్యోగాలు వేరు, నటన వేరు. షూటింగ్ సమయంలో నటీనటులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మేం 'ది ట్రయిల్' రెండో సీజన్ కోసం ఒక ప్రాంతానికి వెళ్లాం. 40 రోజులు విరామం లేకుండా చిత్రీకరించాం. ఆ రోజుల్లో మేం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సరిగ్గా తినాలి. ఎప్పుడూ ఒకే లుక్‌లో ఉండాలి. అలా ఉండడం చాలా ఒత్తిడిగా ఉంటుంది.




## మిత్రమండలి కుటుంబ కథా చిత్రం

ఈసారి దీపావళి పండగ సంబరాల్ని తొందరగా థియేటర్లలోకి తీసుకొస్తున్నామని, అందరూ కుటుంబంతో కలిసి మా సినిమా చూస్తూ ఆనందంగా సమయాన్ని గడపొచ్చన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'మిత్రమండలి'. నిహారిక.ఎన్.ఎమ్ కథానాయిక. రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులు. విజయేందర్ దర్శకత్వం వహించారు. కల్యాణ్ మంతెన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. కథానాయకుడు శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రియదర్శి మాట్లాడుతూ ఈ సినిమా నచ్చకపోతే, తదుపరి వచ్చే నా సినిమా చూడకండి. నాకు నాని అన్న నేర్పించిన మాట ఇది. సినిమాని ఎలా ప్రేమించాలో నేర్పించిన అన్న ఆయన. సినిమాపై నాకున్న నిబద్ధతతో, ప్రేక్షకులపై నాకున్న ప్రేమతో చెబుతున్న మాట ఇది. వచ్చే నా సినిమా ఏదైనా సరే, ఇది నచ్చకపోతే మాత్రం చూడకండి. సినిమాని చూసుకున్నాక నాకు కలిగిన నమ్మకంతోనే ఈ మాట చెబుతున్నా అన్నారు.చిత్ర సమర్పకులు బన్నీ వాస్ మాట్లాడుతూ స్వచ్ఛమైన కుటుంబ వినోదం ఉన్న సినిమా ఇది. పిల్లలతో కలిసి సినిమా చూస్తూ హాయిగా ఆస్వాదించవచ్చు. దీపావళికి ముందు మేమే వస్తున్నాం. తొలి సిక్సర్ మాదే. ఆ తర్వాత వచ్చే సినిమాలూ సిక్స్‌లు కొట్టాలి. అందరూ ఎదగాలి, పరిశ్రమ బాగుండాలి. అంతేకానీ పక్క సినిమాని తొక్కుతూ, మనం మాత్రమే ఎదగాలని ఆశపడితే ఎవ్వరేం చేయలేం. ఇక్కడ సినిమా బాగుంటే చూస్తారు. బాగోలేకపోతే ఎవ్వరిదైనా సరే, పక్కనపెడతారు. గౌరవం ఇవ్వాల్సింది ప్రేక్షకులకు. మా సినిమాపై ఎవరెన్ని ట్రోలింగ్స్ చేసినా సరే, నేను పరుగెడుతూనే ఉంటా. పరుగెత్తడంలోనే నా విజయం ఉందని నాకు తెలుసు. ఎవ్వరైనా ఆరోగ్యకరంగా పోటీపడదాం.

## చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ



టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూకీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.

# 20నుంచి ఓటిటిలోకి మళయాల మిరాజ్

మలయాళ సినిమా ఇండస్ట్రీలో థ్రిల్లర్ జానర్‌కు పెట్టింది పేరు జీతు జోసెఫ్. 'దృశ్యం' సిరీస్‌తో పాన్ ఇండియా లెవెల్‌లో గుర్తింపు సాధించిన ఈ దర్శకుడు ప్రస్తుతం 'దృశ్యం 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. అయితే అతని దర్శకత్వంలో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'మిరాజ్'. ఆసిఫ్ అలీ, అపర్ణ బాలమురళి లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీని లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సోని లివ్‌లో ఈ చిత్రం అక్టోబర్ 20 నుంచి మలయాళంతో పాటు తమిళం, కన్నడ, హిందీ, తెలుగు భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అభిరామి (అపర్ణ బాలమురళి) తన ప్రేమికుడు కిరణ్ (హకీమ్ షాజహాన్)ను పెళ్లి చేసుకోవాలని ప్లాన్ చేస్తుంది. అయితే అభిరామికి పోలీస్ స్టేషన్ నుంచి కబురు రాగా.. సడన్‌గా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అభిరామికి కిరణ్ రైలు ప్రమాదంలో మరణించాడనే షాకింగ్ న్యూస్ వస్తుంది. ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోకముందే.. ఓ పోలీస్ ఆఫీసర్ (సంపత్ రాజ్), రౌడీ (శరవణన్), ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ (ఆసిఫ్ అలీ) వంటి వ్యక్తులు అభిరామిని ఓ మిస్టీరియస్ హార్డ్ డిస్క్ గురించి ప్రశ్నల వర్షం కురిపిస్తారు. అయితే ఆ హార్డ్ డిస్క్‌లో ఏముంది? కిరణ్ మరణం వెనుక రహస్యం ఏమిటి? అభిరామి ఈ డేంజర్ నుంచి ఎస్కేప్ అవుతుందా? అనేది ఈ సినిమా ఇతివృత్తం.




Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,